క్లుప్తంగా

ఉచిత దంత వైద్య శిబిరం

ఖమ్మం వైద్యవిభాగం: వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా సోమవారం ఉచిత డెంటల్ చెకప్ నిర్వహిస్తున్నట్లు బాలాజీనగర్‌లోని నందన్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ వైద్యశాల వైద్యులు నందన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే దంత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ తగు చికిత్సలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న రవీందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని గుదిమళ్లలో తిరుపతమ్మతల్లి జాతర సందర్భంగా భక్తులకు వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి, ఎండపల్లి వెంకయ్య, తోట చినవెంకటరెడ్డి, బత్తిని యాలాద్రి, తమ్మిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

‘చలో ఢిల్లీ’ని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీ హక్కుల సాధనకు ఏప్రిల్ 3 నుంచి 5 వరకు నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు కోరారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. జిల్లా నుండి పెద్దెత్తున తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమచారి, నాయకులు రాజ్‌కుమార్, నాగేశ్వరరావు, పుల్లారావు పాల్గొన్నారు.

డీలర్ పోస్టుల భర్తీకి పరీక్షలు

నేలకొండపల్లి: మండలంలో కొత్తగా మంజూరైన డీలర్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఆదివారం పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పకడ్బందీగా నిర్వహించారు. మండలంలోని ఆజయ్‌తండా, రాజారాంపేట, కొత్త కొత్తూరు గ్రామాలకు కొత్తగా రేషన్ డీలర్ పోస్టులు మంజూరు కాగా వాటిని పరీక్షల ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందుకు గాను దరఖాస్తులు ఆహ్వానించగా మొత్తం 61 మంది దరఖాస్తు చేసుకోగా 59 మంది పరీక్షలో పాల్గొన్నారు. నేలకొండపల్లి తహసీల్దార్ దారా ప్రసాద్ ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహించారు.

25న జనచైతన్య యాత్ర

నేలకొండపల్లి: ఈనెల 25న నేలకొండపల్లిలో జరిగే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ సూచించారు. స్థానిక రావెళ్ల భవన్ లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మతోన్మాద బీజేపీ ఆటలు సాగనివ్వమన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై క్షేత్ర స్థాయిలో పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, శాఖ కార్యదర్శి కె.శ్రీదేవి, పి.అప్పారావు, కె.వీ.చారీ, కె.రామకృష్ణ, వల్లంచెట్ల భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి
ఆదిత్య	కబ్జా
శ్రీనివాస	పాజాం
సుందర్	సింహా

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	40		10
కాకర	46	చుక్కకూర	2
బీర	46		10
దొండ	40	తోటకూర	2
పొట్లకాయ	36		10
చిక్కుడు	86	గోంగూర	2
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	18	కొత్తిమీర	1
చామగడ్డ	60		15
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	60		15

-ఖమ్మం వ్యవసాయం

‘వసతి’ అదుర్స్..

కార్పొరేట్‌ను తలపిస్తున్న సంక్షేమ హాస్టళ్లు

- ప్రభుత్వ సౌకర్యాలు, అధికారుల పర్యవేక్షణ
- విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు
- జిల్లాలోనే ఆదర్శంగా ఎస్సీ బాలుర ఏ, బీ వసతి గృహాలు



బాలుర ‘ఏ’ హాస్టల్‌లో విద్యార్థి పుట్టినరోజు వేడుకలు (ఫైల్)

ఖమ్మంమయూరిసెంటర్: విద్యాభ్యాసం కోసం పేద, మధ్య తరగతి కుటుంబాల చిన్నారులు ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను ఆశ్రయిస్తున్నారు. కుటుంబాలను వీడి చదువు కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నగరంలోని కొన్ని ప్రభుత్వ వసతిగృహాలు సకల సౌకర్యాలతో స్వాగతం పలుకుతున్నాయి. ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి ఖమ్మంలోని బాలుర ఏ, బీ వసతిగృహాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయనే చెప్పాలి. వసతిగృహాల సంక్షేమ అధికారులు సైతం విద్యార్థులను తమ సొంత పిల్లలా చూసుకుంటున్నారు.

ఆదర్శం.. ఆ హాస్టళ్లు..

జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎస్సీ వసతిగృహాల్లో విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలను కల్పిస్తోంది. బంకర్‌బెడ్లు, బెడ్‌షీట్, బ్లాంకెట్, నోట్ పుస్తకాలు, పాఠశాల యూనిఫాం, షూ, చలికోట్లు, ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అలాగే, పరిశుభ్రమైన వాతావరణంలో వసతిగృహాల నిర్వహణ, క్రమం తప్పకుండా మెనూ అమలు చేస్తూ, సెలవు రోజుల్లో ఇంటిపై ధ్యాస మళ్లకుండా ప్రత్యేక వంటకాలు సమకూరుస్తున్నారు.

ఇక్కడ చేరేందుకు ఆసక్తి..

నిర్వహణ, విద్యార్థులపై శ్రద్ధ చూపించే వసతిగృహాల్లో తమ చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులు భావిస్తుంటారు. అయితే ప్రభుత్వ ఎస్సీ బాలుర ఏ, బీ వసతిగృహాలు తల్లిదండ్రులు కోరుకున్నదాని కన్నా మిన్నగా ఉంటుండడంతో ఇందులో చేర్పించేందుకు పోటీ నెలకొంటోంది. వసతిగృహాల్లో అడ్మిషన్లు ప్రారంభమైన నెల రోజుల్లోపే విద్యార్థులతో ఈ వసతిగృహాలు నిండిపోతున్నాయి. ఈ ఏడాది బాలుర‘ఏ’ వసతిగృహంలో 100 మంది విద్యార్థులు ఉండి విద్యనభ్యసిస్తుండగా బాలుర ‘బీ’ వసతిగృహంలో 125 మంది వరకు ఉండి విద్యనభ్యసిస్తుండడం విశేషం.



వసతిగృహంలో విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఎస్సీ డీడీ, సంక్షేమాధికారి (ఫైల్)



ఎస్సీ ‘బీ’ హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు

సెలవుల్లో ప్రత్యేకం..

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో చాలా వరకు అధికారులు తూతూ మంత్రంగా విధులు నిర్వర్తిస్తారనే అపోహ ఉంది. కానీ నగరంలోని ఎస్సీ బాలుర ఏ, బీ వసతిగృహాల అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, టిఫిన్‌కు సాధారణమైనవే కాకుండా ప్రత్యేక వంటకాలు, ఎవరిదైనా పుట్టిన రోజులు ఉంటే విద్యార్థితో కేక్ కట్ చేయించడం వంటివి చేస్తుండడంతో ఈ హాస్టళ్లలో అడ్మిషన్లు పోటీ నెలకొంటోంది.

క్రమశిక్షణ నేర్పించడమే లక్ష్యం



తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థులకు క్రమ శిక్షణ నేర్పించాలనేది మా ఉద్దేశం. ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఆదేశాలతో, పర్యవేక్షణ లోపం లేకుండా చూస్తుండడంతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

– కె.రుక్మారావు, సంక్షేమ అధికారి, ఎస్సీ బాలుర ‘బీ’ హాస్టల్

ఇంటిపై బెంగ పెట్టుకోకుండా..



ఇంటి దగ్గర ఆడుతూ, పాడుతూ తిరిగే పిల్లలు ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో ఉండడానికి కాస్త ఇబ్బంది పడతారు. అందుకే మెనూతో పాటు సెలవు రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక వంటకాలను చేసి అందిస్తున్నాం. ఇంటికి వెళ్లాలనే ఆలోచన రాకుండా శ్రద్ధగా చదువుకుంటున్నారు.

– ఎస్.వెంకటరెడ్డి, సంక్షేమ అధికారి, ఎస్సీ బాలుర ‘ఏ’ హాస్టల్

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



కామేపల్లిలో నేలవాలిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తిరుమలాయపాలెం: బచ్చోడులో తడిసిన మిర్చిని పరిశీలిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

కామేపల్లి(కారేపల్లి): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారు. మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, జెడ్పీటీసీ బాణోతు వెంకట ప్రవీణ్‌కుమార్, గోపిరెడ్డి, రమేష్, లక్ష్మయ్య, ముక్తి సాంబశివరావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: పంట నష్టపోయిన రైతులను పరిహారం అందజేసి ఆదుకోవాలని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ మండిపడ్డారు. మండలంలో గణేశ్వరం గ్రామంలో అకాల వానతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన మిర్చిని కొనుగోలు చేయాలి

తిరుమలాయపాలెం: అకాల వర్షాలతో తడిసిన మిర్చి పంటను ప్రభుత్వమే అధికారులను పంపించి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బచ్చోడులో వర్షంతో తడిసిన మిర్చి పంటను పరిశీలించారు. పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, వీరస్వామి, బింగి శ్రీను, రామకృష్ణ, రాములు, అంగిరేకుల వెంకన్న పాల్గొన్నారు.

రసాభాసగా మత్స్యసొసైటీ సమావేశం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారంలో ఆదివారం మత్స్యసొసైటీ సమావేశం నిర్వహించారు. సొసైటీకి పాలకవర్గం లేకపోవటంతో సభ్యులు ఎవరికి వారే ఇష్టానుసారంగా వ్యవహరించారు. చేపల వేట సాగించేందుకు చర్చించే విషయంపై ఇరువర్గాల మధ్య వివాదం జరిగింది. ఓ వర్గం చెరువు విస్తీరణంకు సభ్యుల సంఖ్యకు సంబంధం లేకుండా ఉందని ప్రశ్నించటంతో వివాదం ముదిరింది. దీంతో సమావేశం జరగకుండానే మధ్యలోనే నిలిపివేశారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు తేజావత్ బాలు, యడవల్లి చంద్రయ్య, అక్బర్, నాగేశ్వరరావు, యడవల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

సుర్దేపల్లి వాసికి నంది అవార్డు

నేలకొండపల్లి: మండలంలోని సుర్దేపల్లికి చెందిన రచయిత దూత రామకోటేశ్వరరావుకు నంది అవార్డును అందించారు. ఉత్తమ రచనలు, కథలు అందించినందుకు సాహితీ రంగంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో ఆదివారం గౌతమేశ్వర సాహితీ కళా సంస్థ ప్రతినిధులు నంది అవార్డు తోపాటు సాహితీ కిరణం బిరుదును అందించారు. ఈమేరకు పలువురు అభినందించారు.

మంత్రిని కలిసిన సీఐ

ఖమ్మంరూరల్: రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి రాష్ట్ర రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయగా సీఐకి అభినందనలు తెలిపారు.

‘అన్నం’ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



మృతదేహన్ని తరలిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం ఆస్పత్రిలోని మార్చురీలో మృతదేహనికి అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఇటీవల భద్రపరిచిన మృతదేహన్ని సొంత ఊరికి తీసుకెళ్లడానికి డబ్బులు లేక కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు మృతదేహాన్ని మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని బల్లేపల్లిలోని వైకుంఠధామంలో దహన సంస్కారం చేశారు. ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం..

నేలకొండపల్లి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1982–87 (6 నుంచి 10వ తరగతి వరకు) చెందిన బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం వాసవి భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సంగయ్య సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న కృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి, కులస్తుల సమస్యల పరిష్కారానికి మేకల సంగయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. సంగయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, శ్రీహరి, పాల్వంచ రామారావు, పొన్నం వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారం గ్రామానికి చెందిన నందిగామ జీవన్‌కుమార్ అనే షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారుడు జీవన్‌కుమార్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖమ్మంలోని ఒక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ ఫైనల్ హియర్ చదువుతుండగా ఇటీవల సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సింగిల్స్‌లో ప్రథమ, డబుల్స్‌లో ద్వితీయ స్థానం పొందారు. పారా మాట్మెంట్ కోటాలో ఈ నెల 23న లక్నోలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.

త్రివేణి కుటుంబానికి పరిహారం అందించాలి

నేలకొండపల్లి: సికింద్రాబాద్ అగ్నిప్రమాదంలో మృతి చెందిన కుంచం త్రివేణి కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం సుర్దేపల్లిలో త్రివేణి కుటుంబాన్ని పరామర్శించి, త్రివేణి చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. నాగరాజు, వాసు, శ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు బస్‌పాస్ క్యాంప్

తిరుమలాయపాలెం: ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం తిరుమలాయపాలెంలో దివ్యాంగులకు 50 శాతం రాయితీపై ఉచిత బస్‌పాస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం అలివేలు మంగమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 శాతం నుంచి వందశాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌ఫోటోతో పాటు రూ.50 తీసుకుని రావాలని పేర్కొన్నారు.

పేదలకు తోడ్పాటు అభినందనీయం



రంజాన్ కిట్ పంపిణీ చేస్తున్న ఏసీపీ, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: సమాజంలో పేదవారికి తోడ్పాటు అందించడం అభినందనీయమని నగర ఏసీపీ పీవీ.గణేష్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ ప్రారంభంకానున్న క్రమంలో ఖమ్మం కాల్వొడ్డులోని మదర్సా -ఎ-ఇస్లామియా బైతుల్ ఇమ్దాద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెలకు సరిపడా సరుకులు, బియ్యం అందించడంపై నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అభయ హాస్పిటల్ సీఈఓ కరీం, మౌలానా సాదతుల్లా, ఎండి.మున్వర్, హఫీజ్‌లు ఫజల్, నజీర్, ముఫ్తీలు మహబూబ్‌అలీ, సల్మాన్ ఖాన్, ఖాదర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపీ



చెక్కు అందజేస్తున్న ఎంపీ నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: అరుదైన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న ముదిగొండ మండలం గంధసిరికి చెందిన దారగాని జ్యోతికి బీఆర్‌ఎస్ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సీఎంఆర్‌ఎఫ్ రూ.7 లక్షల చెక్కును అందజేశారు. ఆదివారం బాధిత మహిళకు ఎంపీ నామ తన నివాసంలో చెక్కును అందజేశారు. ఈమేరకు బాధితురాలు జ్యోతి, వారి కుటుంబ సభ్యులు ఎంపీ నామకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, మోరంపూడి ప్రసాద్, పోట్ల ప్రసాద్, చింతలచెరువు లక్ష్మి, లక్ష్మా రెడ్డి, మీగడ శ్రీనివాసరావు, బత్తుల వీరారెడ్డి, బంక మల్లయ్య, పసుపులేటి వెంకన్న, గంధసిరి గురూజీ వస్తం సహదేవ్‌రాజు, కొండపల్లి గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు చెక్‌పెట్టండి..



మాట్లాడుతున్న అఫ్జల్‌హసన్

ఖమ్మం సహకారనగర్: పదిహేనేళ్లగా ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్రమాలకు ఇప్పటికై నా చెక్‌పెట్టాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు షేక్ అఫ్జల్‌హసన్ అన్నారు. ఆదివారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో యూనిట్ ఫోరం, వివిధ కార్యాలయాల హౌసింగ్ ప్రాథమిక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీనియారిటీ పరిగణలోకి తీసుకోకుండా సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించి ఏడాది కూడా సర్వీస్ లేని వారి యూని ఫాం సర్వీస్, ప్రభుత్వ ఉద్యోగులు కానీ వారికి సొసైటీ ప్లాట్లు కేటాయించిందన్నారు. గతంలో సొసైటీ అధ్యక్షులుగా ఉన్న వారు ఒక్కొక్క వ్యక్తి నుంచి 3లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. తప్పుడు పద్ధతుల్లో ప్లాట్లు పొందిన వారి ప్లాట్లను రద్దు చేసి అర్హులైన వారికి ప్లాట్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో చుంచు వీర నారాయణ, నందగిరి శ్రీను, భాగం పవన్‌కుమార్, షేక్.నాగుల్‌మీరా, వై.శ్రీనివాసరావు, బుద్ధా రామకృష్ణ, శాబాసు జ్యోతి, స్వప్న, శిరణ్మయి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కాలనీ అభివృద్ధికి కృషి..

ఖమ్మంరూరల్: టీఎన్జీవోస్ కాలనీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు టీఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఏదులాపురంలోని ఈ బ్లాక్ కాలనీలో ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాలనీలను మరింత అభివృద్ధి చేసేందుకు గతంలో ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. పొట్టపింజర రామయ్య, పెద్దమళ్ల సత్యనారాయణ, ముటా గోపాల్, సైదయ్య, వేణు, ఆంజనేయులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలి

నేలకొండపల్లి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దు చేయాలని, మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం తొలుత పార్టీ కార్యాలయం నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదల పాలేరు డివిజన్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు మాట్లాడారు. పేపర్ లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ రేగూరి వాసవి, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, భూక్యా చిన్నా నాయక్, సైదారెడ్డి, వంగూరి బాలాజీ, నరేష్, చిలకల భూషయ్య, పెద్దపాక ముత్తయ్య, వీరబాబు, తెలగమళ్ల నరేష్, వెంకటేష్, ఉపేందర్, రామకృష్ణ, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని జనసేన ఖమ్మం అసెంబ్లీ కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేపర్ లీకేజీ దోషులను సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించి, శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కామేపల్లి(కారేపల్లి): టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నియామకాల ప్రశ్నాపత్రాల లీకేజీపై కాంగ్రెస్ మండల నాయకులు నిరసన వ్యక్తం చేస్తు మండలకేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, జెడ్పీటీసీ బాణోతు వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రెడబోతు గోపిరెడ్డి, నాయకులు మాదినేని రమేష్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ముక్తి సాంబశివరావు, రామకృష్ణ, కవిరాజు, సైదులు, భూక్యా లాలు, కొర్రా రాములు, కోలా వెంకటేశ్వర్లు, దాసరి శ్రీను, నర్సయ్య, అంబడిపూడి శ్రీను, శబరినాథ్, శివ, భావ్‌సింగ్, మోహన్, ప్రేమ్‌కుమార్, రమేష్, వినోద్, నాయకులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ప్రతిభ

ఖమ్మంఅర్బన్: మమత ఆస్పత్రి డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు అనిత దంపతుల కుమార్తె జి.మాన్వి నృత్య ప్రదర్శనలో తన ప్రతిభ చాటుకొని అవార్డును సొంతం చేసుకుంది. నగరంలోని ఎస్‌బీఐటీ కాలేజీలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ద్వారా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో తన నృత్య ప్రదర్శన రాష్ట్ర స్థాయి అవార్డును శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ తదితరుల ద్వారా అవార్డును అందుకుంది.

మంత్రికి ఆహ్వానం



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మం అర్బన్: ఈనెల 30న శ్రీ రామనవమి పురస్కరించుకుని నగరం 10వ డివిజన్‌లోని పర్ణశాల రామాలయంలో జరగనున్న స్వామి వారి కల్యాణం, తెప్పోత్సవానికి హాజరుకావాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వానం అందించిన వారిలో ఆలయ ఈఓ కాముని శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు ఇతర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభయ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు..

నగరంలోని 4వ డివిజన్ శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి 19 వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలు హాజరుకావాలంటూ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు ఆహ్వానం అందించారు. కార్పొరేటర్ నాగండ్ల కోటి, దేవాలయ అధ్యక్ష కార్యదర్శిలు మేకల వీరన్న, గుగులోత్ మణికంఠ, కోశాధికారి గుడిమళ్ల నాగేశ్వరరావు, ప్రధాన అర్చకులు నరిగిరి నాధుని రామాచార్యులు తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

నగరంలోని 5వ డివిజన్ బాలాజీనగర్‌లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. రోడ్డు మలుపులో చేతికి తగిలే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రమాదకరంగా మారింది. గతంలో చెట్టుకొమ్మ విరిగి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడినప్పుడు పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని అనేక సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

- ఖమ్మం అర్బన్



ప్రశ్నించాల్సిన అధికారి : భాస్కర్‌రావు, విద్యుత్ ఏఈ, బల్లేపల్లి సెక్షన్ ఖమ్మం

సెల్ నంబర్ : 9182692900